

పటాన్‌చెరులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు మధుసూదన్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, కార్యకర్తలు



రామచంద్రాపురంలో కార్పొరేటర్లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి



జిన్నారంలో ఇంటింటి ప్రచారం ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీ వైస్‌చైర్మన్ ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు

అభివృద్ధే నా స్వప్నం

- కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు
- నియోజకవర్గం ప్రగతికి మరింత కృషి
- బీఆర్‌ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: సంక్షేమం, అభివృద్ధే నా స్వప్నమని, ప్రజలందరూ ఆలోచించి ఓటు వేసి ప్రగతికి పట్టం కట్టాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. అమీన్‌పూర్ మున్సిపల్ వైస్‌చైర్మన్ నందారం నరసింహాగౌడ్ ఆధ్వర్యంలో బీరంగూడ మండే మార్కెట్ నుంచి జయలక్ష్మినగర్, లక్ష్మిసాయి మెడోస్, వందనపురి కాలనీ మీదుగా బాలాజీ కన్వెన్షన్ సెంటర్ వరకు వేలాదిమందితో భారీ రోడ్‌షో చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్న అమీన్‌పూర్ గ్రామాన్ని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేసి నాలుగేళ్ల కాలంలో రూ.150 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. బీరంగూడ నుంచి కృష్ణారెడ్డిపేట మీదుగా ఔటర్ రింగ్ రోడ్డు వరకు రూ.65 కోట్లతో రహదారిని విస్తరించామని తెలిపారు. అదే విధంగా తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.120 కోట్లతో ఐదు రిజర్వాయర్ నిర్మించినట్లు వివరించారు. మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, పార్టీ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ శంకర్‌యాదవ్, ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ, గూడెం సీనియర్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, గూడెం విక్రమ్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేశా..

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పదేళ్ల కాలంలో ఎమ్మెల్యేగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్‌లో మాజీ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ భూపాల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులతో కలిసి రోడ్‌షోతో పాటు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్లు పుష్పనగేష్, సింధుఆదర్శ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు గోవింద్, మాజీ కార్పొరేటర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



బీరంగూడ రోడ్‌షోలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి

అభివృద్ధికి కేరాఫ్ పటాన్‌చెరు

పటాన్‌చెరు: అభివృద్ధికి కేరాఫ్‌గా పటాన్‌చెరు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో తీర్చిదిద్దామని ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. అమీపూర్ మండలం కిష్టారెడ్డిపేట గ్రామ పరిధిలోని రెయిన్‌బో మెడోస్ కాలనీ, మున్సిపల్ పరిధిలోని తులసివనంలో కాలనీలలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ ఎంపీపీ సునీతాసత్యనారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

పటాన్‌చెరు టౌన్: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ అన్నారు. పట్టణంలోని శ్రీనగర్, శాంతినగర్ కాలనీలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డిలో కలిసి పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ సపానదేవ్, నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం ముమ్మరం..

జిన్నారం(పటాన్‌చెరు): బీఆర్‌ఎస్ ప్రభుత్వం హైట్రిక్ విజయం సాధించడం ఖాయమని జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. మండల పరిధిలోని లక్ష్మపతి గూడెం, చౌదరిగూడెం గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి మద్దతుగా శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాకోటి రాజేష్, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

మహిపాల్‌రెడ్డి విజయం ఖాయం

పటాన్‌చెరు టౌన్: రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డి విజయం ఖాయమని ఆ పార్టీ జిల్లా నాయకుడు విజయభాస్కర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పటాన్‌చెరు పట్టణంలో ఎమ్మెల్యే సోదరుడు గూడెం మధుసూదన్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి బీఆర్‌ఎస్ మేనిఫెస్టోతో పాటు ఎమ్మెల్యే ప్రవేశపెట్టిన నవరత్నాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేసి మహిపాల్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి

కొండాపూర్(సంగారెడ్డి): బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ గెలుపు కోసం కృషి చేస్తానని ఇటీవల బీఆర్‌ఎస్‌లో చేరిన మాజీ వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు గౌరిరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మల్కాపూర్‌లోని చౌరస్తాలోని తన నివాసంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయంగా ఎదగాలంటే తప్పనిసరిగా ప్రత్యక్ష రాజకీయాల్లో ఉండాలన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో కాంగ్రెస్‌కు సపోర్టు చేయడంతో ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరానని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థికి 400 మెజార్టీ తీసుకువచ్చామని, ఈసారి కూడా ఆమెజార్టీని రెట్టింపు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కొన్నేళ్లుగా తనకు అండగా నిలుస్తున్న తొగర్‌పల్లి ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

జహీరాబాద్: విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని టీఎన్‌జీఓల సంఘం మాజీ అధ్యక్షుడు దేవిప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ అన్నారు. స్థానిక జాగృతి డిగ్రీ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ లక్ష్య సాధన కోసం తమ ముందు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం 10 జీపీఏ సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సుభాష్‌రెడ్డి, డైరెక్టర్ శ్రావణి, ప్రిన్సిపాల్ ఉదయభాను, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినిని సన్మానిస్తున్న దేవిప్రసాద్

క్లుప్తంగా

టీడీపీకి వెంకట్‌రెడ్డి రాజీనామా

జహీరాబాద్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎంపి.వెంకట్‌రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను శనివారం అధిష్టానవర్గానికి పంపారు. జహీరాబాద్ పట్టణానికి చెందిన వెంకట్‌రెడ్డి పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశంలో కొనసాగారు. రాష్ట్రంలో పార్టీ అభ్యర్థులను ఎన్నికల్లో నిలపకపోవడంతో రాజీనామా చేసినట్లు ప్రకటించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితుడినై బీఆర్‌ఎస్‌లో చేరనున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావు విజయం కోసం కృషి చేస్తానని తెలిపారు.

కలిసికట్టుగా ప్రజల్లోకి వెళ్దాం



మాట్లాడుతున్న నీలం మధు

పటాన్‌చెరు టౌన్: కలిసికట్టుగా ప్రజల్లోకి వెళ్లి మోసం చేసిన బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌ల కుతంత్రాలను ప్రజలకు వివరిస్తూ చైతన్యం చేస్తామని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. మండల పరిధిలోని చిట్కుల్ గ్రామంలో బీఎస్పీ ముఖ్య కార్యకర్తలు, కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దని ప్రజలంతా మనవైపే ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో మనం విజయఢంకా మోగించడం ఖాయమని భరోసా ఇచ్చారు. నా కోసం ఈ 19 రోజులు మీ పూర్తి సమయాన్ని కేటాయించి విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లి మన ఆత్మగౌరవ నినాదం, బహుజనవాదాన్ని తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు బీఎస్పీలో చేరారు. ఈ సందర్భంగా వారికి నీలం మధు కండువాలు కప్పి బీఎస్పీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

రాయికోడ్(అందోల్): మండల కేంద్రంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బాబుమోహన్ ఆ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంపై నాయకులకు పలు సూచనలు చేశారు. అనంతరం మండలంలోని ధర్మాపూర్ గ్రామానికి చెందిన వీరప్పపాటిల్ తన అనుచరులతో కలిసి బాబుమోహన్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ చేసే అభ్యర్థికి తమ అమూల్యమైన ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు, నాయకులు సతీష్‌పాటిల్, తుకారం, గణేష్, మల్లేశం పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ఝరాసంగం(జహీరాబాద్): ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో అధికారులు వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. మండలంలోని నిమ్జ్ ప్రాంతం బర్దీపూర్, ఎల్గోయి, చీలపల్లితండా గ్రామాల శివారుల్లో ఎఫ్ఎస్‌టీ(ఫ్లయింగ్ స్క్వాడ్ టీం) బృందం సభ్యులు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా టీం హెడ్ మహ్మద్‌గౌస్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నియమాలను ప్రతిఒక్కరూ పాటించాలని సూచించారు. కార్యక్రమంలో తనిఖీ బృందం సభ్యులు మహ్మద్ నవీద్, శ్రీనివాస్, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం



బీఆర్‌ఎస్ కార్యకర్తలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ఎ.చంద్రశేఖర్

- అధికారంలోకి వచ్చేది మేమే
- కాంగ్రెస్ అభ్యర్థి ఎ.చంద్రశేఖర్

జహీరాబాద్: కాంగ్రెస్‌తోనే అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ అభ్యర్థి ఎ.చంద్రశేఖర్ అన్నారు. జహీరాబాద్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో శనివారం పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన యువకులు, బీఆర్‌ఎస్‌కు చెందిన ఉస్మాన్, సమత్‌లతో పాటు కోహీర్ వార్డు సభ్యుడు నగేష్ తన అనుచరులతో కాంగ్రెస్‌లో చేరారు. అదేవిధంగా బీఎస్పీకి చెందిన రాజోల శ్రీనివాస్, బూర్దిపాడ్‌కు చెందిన జీవన్‌లు, న్యాల్‌కల్ మండలం రాఘవాపూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు శివకుమార్, మల్లేష్, అశోక్, శ్రీను, రాములు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నింటిని అమలుచేసి తీరుతామని హామీనిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీ పథకాలతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని వివరించారు. బీఆర్‌ఎస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్ పార్టీతోనే ప్రయోజనం కలుగుతుందనే విశ్వాసంతో అన్నివర్గాల ప్రజలు ధీమాగా ఉన్నారని తెలిపారు.



కాంగ్రెస్‌లో చేరిన రాఘవాపూర్ బీఆర్‌ఎస్ కార్యకర్తలు

హనుమాన్ ఆలయంలో పూజలు

నారాయణఖేడ్: ఖేడ్ కాంగ్రెస్ అభ్యర్థి పట్లోళ్ల సంజీవరెడ్డి కొండాపూర్‌లోని హనుమాన్ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి సంగ్రాం మహారాజ్ ఆశీస్సులు అందజేశారు. అనంతరం పంచగామలోని తన తండ్రి దివంగత పట్లోళ్ల కిష్టారెడ్డి ఘాట్‌కు వెళ్లి నివాళులు అర్పించారు. ఆయన వెంట సోదరులైన డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, నాయకులు ఉన్నారు. అనంతరం నాగల్‌గిద్ద మండలం కొండ్యానాయక్ తండా పంచాయతీ ఉపసర్పంచ్ అశోక్ తన అనుచరులతో బీఆర్‌ఎస్ నుంచి సంజీవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

బీఆర్‌ఎస్‌కు అండగా ఉండండి

జహీరాబాద్: అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్ఎంపీలు, పీఎంపీలు బీఆర్‌ఎస్‌కు మద్దతుగా నిలవాలని ఐడీసీ చైర్మన్ తన్వీర్ పిలుపునిచ్చారు. జహీరాబాద్ పట్టణంలోని అతిథి హోటల్‌లో శనివారం ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తన్వీర్ మాట్లాడుతూ ఆర్ఎంపీ, పీఎంపీలు సమస్యలను పరిష్కరించేవిధంగా కృషి చేస్తానని హామీనిచ్చారు. నాయకులు జహంగీర్, వెంకట్, అక్రమ్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఫౌజియాకు నివాళి



ఫౌజియా మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న పోలీసులు



ఫౌజియా(ఫైల్)

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మహిళా కానిస్టేబుల్ ఫౌజియా చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా పరిగి మండలం నారాయణపూర్‌కు చెందిన ఫౌజియా(26) తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూర్ పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తోంది. కాగా అక్టోబర్ 15న ఉదయం విధులు నిర్వహించేందుకు స్కూటీపై పోలీస్‌స్టేషన్‌కు వెళ్తున్న క్రమంలో తెల్లాపూర్‌లోని హుడా మార్గంలో ఎదురుగా వేగంగా వచ్చిన ఓ వాహనం ఫౌజియా స్కూటీని ఢీకొట్టింది. దీంతో గమనించిన స్థానికులు తీవ్ర గాయాలైన ఫౌజియాను వెంటనే చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఫౌజియా శనివారం మృతి చెందింది. 2018 బ్యాచ్ చెందిన ఫౌజియా రామచంద్రాపురం పోలీస్‌స్టేషన్ విధులు నిర్వహించి గత కొన్ని నెలల క్రితం కొల్లూరు పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చింది. ఫౌజియా మృతి చెందడంతో పటాన్‌చెరు ప్రభుత్వాస్పత్రిలో ఆమె మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. మియాపూర్ ఏసీపీ నరసింహారావు, ఇన్‌స్పెక్టర్ సంజయ్, రామచంద్రాపురం ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డి, కొల్లూరు పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు.

ఇంటికి పెద్దదిక్కుగా...

తండ్రి చనిపోవడంతో కుటుంబ బాధ్యతలను ఫౌజియా తీసుకొని కుటుంబానికి ఆసరాగా నిలుస్తూ వచ్చింది. ఆమెకు అన్న, అక్క, ఇద్దరు చెల్లెలు ఉన్నారు. కాగా కుటుంబ పెద్దగా తను పెళ్లి చేసుకోకుండా ఫౌజియా ఇద్దరి చెల్లెల పెళ్లి చేసిందని ఆమె సహ ఉద్యోగులు చెప్పుకొచ్చారు. కాగా ఇప్పుడిప్పుడే ఆమె పెళ్లి చేసుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఈ సమయంలోనే ఫౌజియా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తోటి కానిస్టేబుల్స్, ఆమె కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

దేశానికే ఆదర్శం.. బీఆర్‌ఎస్ పాలన

- మరోసారి ఆశీర్వదించండి
- నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావు

జహీరాబాద్: దేశానికే ఆదర్శం.. బీఆర్‌ఎస్ పాలన అని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని 16, 17, 23, 24వ వార్డుల్లో శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీల మోసపూరిత హామీలను ప్రజలు నమ్మొద్దని కోరారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఐడీసీ చైర్మన్ తన్వీర్, డీఆర్‌యూసీసీ సభ్యుడు షేక్‌ఫరీద్, నాయకులు మంకాల్ సుభాష్, తంజీం, శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, దేవిదాస్, కాశీనాథ్, రాకేష్, మాజీ కౌన్సిలర్లు అశోక్‌శేరి, అబ్దుల్లా, రాములు నేత పాల్గొన్నారు.

వృత్తి వ్యాపారుల చెంతకు..

జహీరాబాద్: చేతివృత్తులు, చిరువ్యాపారులను కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావు ఓట్లు అడిగారు. పట్టణంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ల్యాండ్రీషాప్, చాయ్‌వాల, టీఫిన్ వాలా, కార్పెంటర్ వద్దకు వెళ్లి ఓటును అభ్యర్థించారు. ఈ విధంగా పలువురితో మమేకమై ఓట్లు అడిగి తన గెలుపులో భాగస్వాములు కావాలని కోరారు.



జహీరాబాద్ పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

అభివృద్ధి కోసం అవకాశమివ్వండి

న్యాల్‌కల్(జహీరాబాద్): నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావు అన్నారు. మండల పరిధిలోని ఖలీల్‌పూర్, గంగ్వార్, గణేష్‌పూర్, హుస్సెల్లి తదితర గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఖలీల్‌పూర్ గ్రామంలో పలువురు కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. అనంతరం మాణిక్‌రావు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్నివర్గాలకు అండగా ఉంటుందన్నారు. సేవ చేసేందుకు తనకు మరో అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, మండల అధ్యక్షుడు రవిందర్, మాజీ అధ్యక్షుడు నర్సింహరెడ్డి, వైస్ ఎంపీపీ గౌసోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



టీ స్టాల్‌కు వెళ్ల చాయ్‌పోసి సహాయ పడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు



ఖలీల్‌పూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు



టిఫిన్ సెంటర్‌లో దోసె వేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కంది(సంగారెడ్డి): చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన కంది శివారులో చోటుచేసుకుంది. రూరల్ ఎస్ఐ రాజేష్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 1న కంది శివారులో జాతీయ రహదారి పక్కన దాబా వద్ద ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలు గాయాలు కావడంతో జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ శనివారం ఈ నెల 9న మృతి చెందగా కంది గ్రామ పంచాయతీ కార్యదర్శి విద్యాధర్‌గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచినట్లు వివరించారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 8712656746,8712656 719 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఆలయ పూజారి మృతి

నారాయణఖేడ్: ఖేడ్ మండలంలోని ర్యాకల్‌లో రేణుకఎల్లమ్మ ఆలయ పూజారి సత్యాగౌడ్ శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శనివారం నిర్వహించిన అంత్యక్రియల్లో వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తల్లి అదృశ్యంపై కూతురు ఫిర్యాదు

పటాన్‌చెరు టౌన్: తల్లి అదృశ్యంపై కూతురు ఫిర్యాదు చేసింది. సంఘటన అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డికి చెందిన మానెమ్మ (58)ఐదేళ్ల క్రితం తన కూతురితో కలిసి కిష్టారెడ్డిపేటకు వచ్చి నివాసం ఉంటోంది. ఈ క్రమంలో ఈ నెల 9న సాయంత్రం కల్లు తాగేందుకు వెళ్లిన మానెమ్మ తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కూతురు తల్లి కోసం ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. తల్లి అదృశ్యంపై శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

జహీరాబాద్: ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన మిలెట్స్ ఇన్ భువనేశ్వర్ జాతీయ స్థాయి సమావేశంలో జహీరాబాద్ మహిళా రైతు నాగమ్మ పాల్గొంది. శుక్రవారం ఎఫ్ఏఓ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని పస్తాపూర్ గ్రామానికి చెందిన మహిళా రైతు నాగమ్మ పాల్గొని ప్రసంగించింది. ఈ సందర్భంగా చిరుధాన్యాల సాగు, వాటి ప్రాధాన్యతను వివరించింది. తాము సొంతంగా పండిస్తున్న చిరుధాన్యాల గురించి సమావేశంలో తెలిపినట్లు ఆమె కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ అవకాశం రావడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేసింది.

‘చింతా’ సమక్షంలో భారీగా చేరికలు

సదాశివపేట(సంగారెడ్డి): మండల పరిధిలోని నాగులపల్లి సర్పంచ్ నాగేష్ ఆధ్వర్యంలో 50 మంది, బీజేపీ రాష్ట్ర స్థాయి నాయకుడు శివరాజ్‌పాటిల్ ఆధ్వర్యంలో మాలపాడ్ గ్రామానికి చెందిన 50 మందికిపైగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్‌ఎస్ చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, ఎంపీటీసీ సంతోష్‌గౌడ్, సర్పంచ్ కృష్ణ, నాయకులు విఠల్‌రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జలంధర్‌రావు ఆధ్వర్యంలో...

సంగారెడ్డి: బీఆర్‌ఎస్ యువ నాయకులు జలంధర్‌రావు ఆధ్వర్యంలో 37వ వార్డు వీరభద్రనగర్‌కు చెందిన జవహర్ యూత్ సభ్యులు చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. జవహర్ యువత అధ్యక్షుడు ఇర్ఫాన్, నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, మామిళ్ల రాజేందర్, కసాలా బుచ్చిరెడ్డి, నరహర్‌రెడ్డి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు